

ఐటీడీఏ కార్యాలయంలో శుభ్రం చేస్తున్న అధికారులు

# స్వచ్ఛతే విధానం.. శుభ్రతే నినాదం

**న్యూస్‌టుడే, పార్వతీపురం:** పార్వతీపురం ఐటీడీఏ, ఆర్డీవో కార్యాలయాల్లో శనివారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలపై దండ యాత్ర చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్యాలయాల ఆవరణలన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరు ప్రతినపూనాలని ఐటీడీఏ కార్యాలయ సహాయపథకనిర్వహణాధికారి వి.ఎస్.ప్రభాకరరావు అన్నారు. ఈకార్యక్రమంలో వాటర్‌షెడ్స్ ఏపీడీ కిరణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఉపతహశీల్దారు కె.చంద్రమౌళీశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.